క్లుప్తంగా

జీఎం కార్యాలయంలో 'నూతన' వేడుకలు



భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి జీఎం కార్యాలయంలో సోమవారం 2023 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జీఎం శ్రీనివాస్‌రావు హాజరై కేక్ కట్ చేసి కార్యాలయ ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సరంలో భూపాలపల్లి ఏరియాలో ఉత్పత్తిని పెంచాలని ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా క్రమశిక్షణతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు రామలింగం, కవీంద్ర, సత్యనారాయణ, తూకారం, రామ్ గోపాల్, సురేఖ, రజని కుమార్ పాల్గొన్నారు.

పనులు ప్రారంభం



మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు మన ఊరు–మన బడి కార్యక్రమంలో రూ.28లక్షలతో మంజూరైన వంటగది, డైనింగ్‌హాల్ నిర్మాణ పనులను ఎంపీపీ యార సుజాతసంజీవరెడ్డి, జెడ్పీటీసీ జోరుక సదయ్య సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మారావు, తహసీల్దార్ సుమన్, ఎస్ఎంసీ చైర్మన్ సీరటి మహేందర్, ఎంపీటీసీలు వెంకటేశ్వర్‌రెడ్డి, వనితపున్నంచందర్ రావు, సొసైటీ చైర్మన్ నర్సింగరావు, పర్లపల్లి సర్పంచ్ జోరుక ప్రేమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చదవడం, రాయడం తప్పనిసరి



టేకుమట్ల(రేగొండ): ప్రతీ విద్యార్థికి చదవడం, రాయడం తప్పని సరిగా నేర్పించాలని రేగొండ మండల నోడల్ అధికారి మాలోతు చరణ్‌సింగ్ అన్నారు. ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యుమరసి ప్రోగ్రాం తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా సోమవారం రేగొండ మండలంలోని రామన్న గూడెంతండా ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలను నిరంతరం మెరుగు పరుస్తూ టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ ద్వారా విద్యా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సుచించారు. పాఠశాల విద్యార్థుల విద్యాప్రమాణాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు కామిడి సతీష్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంకన్న, సీఆర్‌పీ రమేష్ ఉన్నారు.

ఆర్థికసాయం



చిట్యాల: మండలంలోని చింతల్లపల్లికి చెందిన కోడెల మల్లయ్య ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి సర్వీసెస్ సొసైటీ ఎన్జీఓ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ లయన్ డాక్టర్ అకుల రమేష్ రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోడెల సమ్మయ్య, నరేష్, మున్నూరుకాపు సంఘం కోశాధికారి సాదుల రవీందర్, నాయకులు ర్యాకం రవీందర్, కోడెల రాయమల్లు, కోడెల సదానందం, వెంకటస్వామి, సంపత్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని ఎంఆర్సీ భవనంలో ఎస్జీటీ యూనియన్ నూతన సంవత్సర 2023 క్యాలెండర్‌ను ఎంఈఓ ప్రభాకర్, మండల నోడల్ ఆఫీసర్ సారంగపాణి చేతుల సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, నర్సింహాస్వామి, చంద్రకళ, సదానందం, శ్రీనివాస్, రవీందర్, విష్ణుమూర్తి, విజేందర్, రాజు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో మండల వాసి మృతి

టేకుమట్ల: హనుమకొండ జిల్లా ఉప్పల్‌లో మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన బిక్కినేని సంపత్‌రావు(58) అనే వ్యక్తి సోమవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. దుబ్యాల గ్రామానికి చెందిన సంపత్‌రావు హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో బంధువుల ఇంట్లోని దశదిన కర్మకు హాజరై, తిరిగి వస్తున్న క్రమంలో ఉప్పల్‌లో ప్రమాదవశాత్తు లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య విజయ గాయాలతో ఎంజీఎంలో చికిత్స పొందుతుంది.

టేకుమట్ల మండలం ఆశిరెడ్డిపల్లిలో...



మహాముత్తారం: మీనాజీపేటలో..



చిట్యాల: కల్యాణ మహోత్సవంలో భక్తులు



చిట్యాల: కోలాట బృందాలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు



ఘనంగా ముక్కోటి ఏకాదశి

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఉదయం పూలసేవ(గరుడ వాహన సేవ) అనంతరం ఉద్దర ద్వార దర్శనం సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు హాజరై మొక్కులు చెల్లించారు. మొక్కుబడి సేవలు, వాహన పూజలతో ఆలయ ప్రాంగణం సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాదాడి అనితాకరుణాకర్‌రెడ్డి, చైర్మన్ బిల్ల శ్రీనివాస్, సర్పంచ్ పబ్బ శ్రీనివాస్, ఎంపీటీసీ ఎర్రబెల్లి రవీందర్ రావు, ఆలయ ధర్మకర్తలు గైని కుమారస్వామి, పోగు సుమన్, మోతె రాజేశ్వర్‌రావు, ఒన్నాల శంకర్, శెట్టి విజయ, ఎస్ఎస్ఆర్ అధినేత సంపత్‌రావు, భక్తులు పాల్గొన్నారు.

ఆశిరెడ్డిపల్లిలో..

టేకుమట్ల మండలంలోని ఆశిరెడ్డిపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. మండలంలోని పలు గ్రామాల భక్తులు ముక్కోటి ఏకాదశి సందర్బంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెలిశెట్టి స్వర్ణలతసురేష్, ఉప సర్పంచ్ దూబల రాజయ్య, ఎంపీటీసీ, ఆలయ ధర్మకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని నైన్‌పాక, జడల్‌పేట గ్రామాలలో ముక్కోటి ఏకాదశి వేడుకలు సోమవారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. నాపాక ఆలయంలో లక్ష్మీనారాయణస్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు ఆలయ కమిటీ చైర్మన్ బీరవేలు రాంరెడ్డి, జడల్‌పేట రామాలయంలో సర్పంచ్ కామిడి రత్నాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.



రేగొండ మండలంలోని కోటంచ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో...

నాపాక ఆలయంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని స్వామి వారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ రాంరెడ్డి దంపతులు, కిషోర్ అర్చన దంపతులు, ఏస్సై గుర్రం కృష్ణప్రసాద్ దంపతులు స్వామి వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం కోలాట కళాకారులచే కోలాట పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన కళాకారులకు మెమోంటో, ప్రసంశ పత్రాలను జెడ్పీటీసీ గొర్రె సాగర్, అలయ కమిటీ చైర్మన్ చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్సీ మధుసూదనాచారి ఆలయంలో ప్రేత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు పెండ్యాల ప్రభాకరాచార్యులు, రమేశ్, ఆలయ సేవకులు రాజయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ, ఎంపీడీఓ రామయ్య, ఎంపీపీ దావు వినోదవీరారెడ్డి, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కటంగూరి రాంనర్సింహారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ సత్యనారాయణరావు, గణపురం జెడ్పీటీసీ గండ్ర పద్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, సర్పంచ్ లక్ష్మీబలయ్య, ఎంపీటీసీ రమేష్, నరేందర్, రమణాచారి, మల్లక్క, దేవేందర్‌రెడ్డి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

రంగనాథస్వామి ఆలయంలో పూజలు

మహాముత్తారం: వైకుంఠ ఏకాదశి సందర్బంగా మండలంలోని నల్లగుంట మీనాజీపేట గ్రామంలోని రంగనాథస్వామి ఆలయంలో పూజారులు స్వామిని పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

మల్హర్: మండలంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పవిత్ర పర్వదినం కావడంతో తెల్లవారు జాము నుంచి మండలంలోని తాడిచర్ల వెంకటేశ్వర ఆలయం వద్ద అధిక సంఖ్యలో భక్తులు బారులుదీరారు. ఉత్తర ద్వార ద్వారా స్వామిని దర్శించుకోని, ప్రత్యేపూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు.

అంబరాన్నంటిన సంబరాలు

మహదేవపూర్: మండల కేంద్రంలోని శ్రీ మందర గిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు అంబరాన్నంటాయి. తెల్లవారు జామున 4 గంటలకు స్వామివారికి అభిషేకం అర్చనలు నిర్వహించి ఐదు గంటల నుంచి స్వామివారికి ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం స్వామివారి ఆలయంలో ఏకహం నిర్వహించారు. స్వామివారిని ఉత్తరద్వారం ద్వారా దర్శనం చేసుకోవడం వల్ల పాపాలు నశిస్తాయని పూజారి నవీనాచార్యులు తెలిపారు. వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ శ్రీనివాసరావు, మహదేవపూర్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, ఎస్సై రాజకుమార్, ప్రజా ప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి దర్శనం చేసుకున్నారు.



చిట్యాల: పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ



మహదేవపూర్‌లో..

కలెక్టర్‌ను కలిసిన నాయకులు



కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న నాయకులు

భూపాలపల్లి: కలెక్టర్ భవేష్ మిశ్రాను సోమవారం జిల్లా రైస్‌మిల్లర్ల సంఘం నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు కోరె రవి పుష్పగుచ్చం అందజేశారు. సంఘం ప్రధాన కార్యదర్శి పెండెం రేపాల్, ఉపాధ్యక్షుడు నడిపెల్లి ప్రశాంత్‌రావు, కార్య నిర్వాహక కార్యదర్శి వినయ్‌కుమార్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీధర్‌బాబు

మహాముత్తారం: మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన అజ్మీరా నితిన్, గుగులోత్ రూప్‌సింగ్, కూరాకుల శ్రీకాంత్, తిరుపతితోపాటు పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మంథనిలో ఆదివారం రాత్రి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామగిరి రాజయ్య, వావిళ్ల ఓదెలు, వంశీరాజ్, మోతిలాల్, వినోద్, సునీల్ తదితరులు ఉన్నారు.

దీక్షను విజయవంతం చేయండి

చిట్యాల: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇళ్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వమే డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు నేడు (మంగళవారం) నిరసన దీక్ష చేస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, సోషల్ మీడియా నియోజక వర్గ కో ఆర్డినేటర్ మక్కెన కార్తీక్‌లు సోమవారం ఒక ప్రకనటలో పేర్కొన్నారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి దీక్షను విజయవంతం చేయాలని కోరారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

మొగుళ్లపల్లి: మండలంలో పని చేస్తున్న ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని ఎంఈఓ ప్రభాకర్ అన్నారు. ఎంఆర్‌సీగా పని చేస్తున్న విష్ణుమూర్తి 2022 సంవత్సరంలో ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేయడంతో సోమవారం మండల కేంద్రంలో అతడిని ఎంఈఓ ప్రభాకర్, ఎస్జీటీయూ మండల శాఖ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఎంఈఓ మాట్లాడుతూ.. నేటి కాలంలో ఇలాంటి ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయడం ఆనందదాయకమని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల ఆఫీసర్ సారంగాపాణి, ఉపాధ్యాయులు ఎస్, రమేష్, నర్సింహాస్వామి, చంద్రకళ, సదానందం, విజేందర్, శ్రీనివాస్, రాజు, కిరణకుమార్, రంగారావు, సిరాజుద్దీన్ పాల్గొన్నారు.



ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న ఎంఈఓ

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని గృహ నిర్బంధం చేసి అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని యూత్ కాంగ్రెస్ నాయకుడు తోట రంజిత్ అన్నారు. రేవంత్‌రెడ్డి అరెస్టుకు నిరసనగా రంజిత్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ సెంటర్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పృథ్వీ, మహేష్, శ్రీకాంత్, ఉస్మాన్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

చీరల పంపిణీ

వెంకటాపురం(కె): మండల పరిధిలోని బోదాపురం గ్రామంలోని జీఎస్ఎస్ చర్చిలో సోమవారం పాస్టర్ లూకా ఆధ్వర్యంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ సహకారంతో చీరల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ రాధ చేతుల మీదుగా మహిళలకు చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇస్సాక్‌దయావతి, రుతమ్మ, జ్యోతి, విక్టోరియా, మహేష్, జెస్సికా తదితరులు ఉన్నారు.

మహేష్ కుటుంబాన్ని ఆదుకుంటాం..



మహేష్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పుట్ట మధు



చెక్కును అందిస్తున్న క్రీడాకారులు

మహాముత్తారం: పోలీస్ ఈవెంట్స్‌లో పాల్గొని అస్వస్థతకు గురై మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన లింగమల్ల మహేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. సోమవారం మహేష్ కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి నివాళులర్పించి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. మహేష్ మృతికి గల కారణాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాయం చేసి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం మండలంలోని బోర్లగూడెం, పెగడపల్లి, పోలారం తదితర గ్రామాల్లోని ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. మధు వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్వచర్ల రాజు, మాజీ జెడ్పీటీసీ మందల రాజిరెడ్డి, రైతు సమితి అధ్యక్షుడు మార్క రాము, పీఏసీఎస్ చైర్మన్ శాంతకుమార్, ఎంపీటీసీ సురేష్, నాయకులు తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం

మహేష్ కుటుంబానికి టెక్‌ట్రీ సాఫ్ట్‌వేర్ కంపెనీ అండగా నిలిచింది. కంపెనీ సీఈఓ బండి రఘువీర్, వైస్ ప్రెసిడెంట్ అభినవ్ పంపిన రూ.50వేల చెక్కును సోమవారం మండల కేంద్రంలో మహేష్ కుటుంబసభ్యులకు తోటి క్రికెట్ క్రీడాకారులు అందజేశారు. మహేష్‌రెడ్డి, శివ, ముఫీద్, చంటీ, రాజేష్, శ్రీకాంత్, మల్లేష్, దేవేందర్ ఉన్నారు.

కాంగ్రెస్ ప్రచారాన్ని నమ్మొద్దు

చిట్యాల: గ్రామాల్లోని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలతో సొంత ఇంటి నిర్మాణం ఇస్తామని అప్లికేషన్స్ తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ బోగస్ ప్రచారాన్ని ప్రజలు ఎవరు నమ్మొద్దు అని బీఆర్ఎస్ చిట్యాల మండల అధ్యక్షుడు అరెపల్లి మల్లయ్య తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేస్తోందని అన్నారు. ఐదు లక్షల రూపాయలతో సొంత ఇంటి నిర్మాణం నిర్మిస్తాం అని ప్రజలను మభ్యపెడుతున్నరని, చిల్లర రాజకీయాలు చేసే కాంగ్రెస్‌ని ప్రజలు ఎవరు నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్ రావు, స్థానిక ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్, బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చిలుముల రమణాచారి, పెరుమాండ్ల రవీందర్, సిరిపురం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్లయ్య

అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దు

మహదేవపూర్: గ్రామాల్లో అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దని ఎస్సై రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో సోమవారం కార్డన్‌సెర్చ్ నిర్వహించి గ్రామస్తులతో మాట్లాడారు. ఎవరైనా వ్యక్తులు కొత్తగా, అనుమానితంగా కనిపిస్తే వెంటనే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలన్నారు. చట్టవ్యతిరేక సిద్ధాంతాలతో అడవిబాట పట్టిన మావోయిస్టులకు ఎవరూ సహకరించొద్దని అన్నారు. గ్రామాల్లోని యువత గుట్కా, అంబార్, మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఆయన వెంట సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీస్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై రాజ్‌కుమార్

అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు

అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరని పలువురు నాయకులు అన్నారు. టీపీసీసీ పిలుపు మేరకు చలో ఇందిరాపార్క్ వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను జిల్లాలోని మండల కేంద్రాల్లో పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధికి రూ.లక్షలను వెచ్చించి అభివృద్ధి పనులు చేయగా ఇప్పటి వరకు బిల్లులు చెల్లించకపోగా అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆరోపించారు. సర్పంచ్‌ల బిల్లులు విడుదల చేయాలని చలో ఇందిరాపార్క్ కార్యక్రమానికి వెళ్లే నాయకులను ముందస్తు అరెస్టు చేయడం సరికాదన్నారు. – సాక్షి నెట్‌వర్క్



భూపాలపల్లి రూరల్: అరెస్టు అయిన కాంగ్రెస్ నాయకులు



చిట్యాలలో..



కాటారంలో..



రేగొండలో..

ఘనంగా మల్లన్న బోనాల జాతర

కాటారం: మండలంలోని మద్రిపల్లిలో సోమవారం మల్లన్న బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. మహిళలు ఆలయ ఆవరణలో వంటలు వండి స్వామి వారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఒగ్గు కళాకారులతో పట్నాలు వేయించారు. శివసత్తులు పూనకాలతో ఆడిపాడారు. బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకుడు జక్కు రాకేశ్ స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. రాకేశ్ వెంట నస్తూర్‌పల్లి సర్పంచ్ శేఖర్, నాయకులు దబ్బెట రాజేశ్, జక్కు శ్రావణ్ తదితరులు ఉన్నారు.



స్వామి వారిని దర్శించుకుంటున్న జక్కు రాకేశ్

పెంచిన వేతనాలు చెల్లించాలి

ములుగు రూరల్(గోవిందరావుపేట): వంట కార్మికులకు ప్రభుత్వం పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ నాయకుడు ఐలయ్య కోరారు. ఈ మేరకు సోమవారం గోవిందరావుపేట మండలంలోని పస్రా, మల్లంపల్లి పాఠశాలల్లో కార్మికులు నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్బంగా ఐలయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలను అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల మెస్ చార్జీలను పెంచాలని, గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం అందించాలని అన్నారు. సమ్మక్క, కమల, భారతమ్మ, కొమురక్క పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

టేకుమట్ల: మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన దామెర సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కత్తి సంపత్ సోమవారం పరామర్శించారు. సంపత్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సంగి రవికుమార్, సర్పంచ్ బిల్లకంటి ఉమేందర్‌రావు, మాజీ ఎంపీటీసీ పోలుదాసరి రాజేశం, నాయకులు గట్టయ్య, గట్టు రవి, మొగిళి, సంపత్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు